జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం.. ప్రజల కోసం
వరంగల్
హనుమకొండ | మహబూబాబాద్ | జయశంకర్ భూపాలపల్లి | ములుగు | జనగాం
గురువారం 30 జనవరి 2025 పేజీలు 10

## ప్రభుత్వ ఉద్యోగినుల వసతిగృహ భవన నిర్మాణాన్ని ప్రారంభానికి సిద్ధం చేయండి



8లో..

# ప్రకృతి వనం.. వికృత రూపం

డోర్నకల్ జనవరి 29 (ప్రజాజ్యోతి)....

: పల్లెల్లో పచ్చదనం నింపి చెట్లను పెంచి వాటి పచ్చదనం నుంచి వచ్చే స్వచ్ఛమైన గాలితో ప్రజలు ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో బీఆర్ఎస్ ప్రభుత్వం 2021లో ప్రతి గ్రామ పంచాయతీ దాని హాబిటేషన్ లో పల్లె ప్రకృతి, బృహత్ పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటు చేసింది. ప్రతి గ్రామంలోని పల్లె ప్రకృతి వనం అక్కడ ఉన్న ప్రభుత్వ, అటవీ భూముల వెసులుబాటును బట్టి ఎకరం నుండి ఐదు ఎకరాల భూమిని సేకరించి చెట్లను పెంచే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.

గ్రామాల్లో పల్లె ప్రకృతి వనాల నిర్వహణ కరువై చెట్లు ఎండుతున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న తీరు స్పష్టంగా గోచరిస్తున్నది.

ప్రకృతి వనం.. వికృత రూపం..
ఎండుతున్న చెట్లు..
నిర్లక్ష్యంతో హరిత లక్ష్యానికి తూట్లు
పలు గ్రామాల్లోని ప్రకృతి వనాల్లో నీరు లేక ఎండిపోతున్న చెట్లు
పాడైపోయిన వ్యాయామ పరికరాలు
పట్టించుకోని అధికారులు..
సంరక్షించాలంటున్న జనం



8లో..

## జిల్లాలో గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణకు

# పటిష్టమైన చర్యలు చేపట్టాలి

– జిల్లా కలెక్టర్ డా. సత్య శారద

వరంగల్ సిటీ, జనవరి 29 (ప్రజాజ్యోతి): జిల్లాలో గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లాహాకలెక్టర్ డా. సత్య శారద పేర్కొన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో మత్తు పదార్థాల నియంత్రణపై డిసిపి రవీందర్ తో కలసి సంబంధిత శాఖల అధికారులతో మత్తు పదార్థాల నియంత్రణ పై ఆయా శాఖల సమన్వయ సమావేశాన్ని నిర్వహించడం జరిగింది.

10లో..



# పదిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

**విద్యార్థులు కష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్తు**

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 29**

గణపురం ఎస్ఐ రేఖ అశోక్ సాయి చైతన్య ఐపీఎస్ జన్మదిన సందర్భంగా విద్యార్థులకు ప్యాడ్ ల పంపిణీ చేసారు కష్టపడి చదివి పదవ తరగతిలో వందశాతం ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులు కష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని గణపురం ఎస్ఐ రేఖ అశోక్ అన్నారు. తెలంగాణ నార్కోటిక్ బ్యూరో ఎస్పీ పోతరాజు సాయి చైతన్య ఐపీఎస్ జన్మదినం సందర్భంగా కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం కస్తూర్బా గాంధీ, ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో 50 మంది విద్యార్థులకు ప్యాడ్ లు, పెన్నులు ఇతర సామాగ్రిని ఎస్ఐ రేఖ అశోక్ చేతుల మీదుగా అందజేశారు. అనంతరం విద్యార్థుల సమక్షంలో కేక్ కట్



చేసి స్వీట్లు పంపిణీ అనంతరం సాయి చైతన్య జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎస్ఐ మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఉత్తీర్ణత శాతం పెరగాలని అందుకు విద్యార్థులు కష్టపడి చదవాలని ఈ సందర్భంగా సూచించారు. పదో తరగతి పరీక్షల్లో ఎలాంటి ఒత్తిడి లేకుండా పరీక్షలు రాసెందుకు సన్నద్ధం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ పాఠశాల ఎస్ఓ లావణ్య, ఉన్నత పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు కే. భరత్ కుమార్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు దూలం కుమారస్వామి గౌడ్, కోటగుళ్ళ పరిరక్షణ కమిటీ సభ్యుల బృందం పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎస్.ఆర్.ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు



**రాయపర్తి, జనవరి 29, ప్రజాజ్యోతి:** రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు బుధవారం రాయపర్తి మండలం మహబూబ్ నగర్ గ్రామంలో.... బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు ఆశిరెడ్డి వెంకటమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా బుధవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ ను అందించిన ఎస్ .ఆర్ .ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి సహాయంతో పంపిణీ చేసిన గ్రామ తాజా మాజీ సర్పంచ్ గాదె రవీందర్ రెడ్డి, ఫౌండేషన్ ప్రతినిధులు గజవెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్ గ్రామ పార్టీ అధ్యక్షుడు లక్కం కుమార్,గ్రామ పార్టీ ముఖ్య నాయకులు పెండ్లి జయపాల్ రెడ్డి, మల్ల రెడ్డి, మహబూబ్ పాషా, గూడ రాజి రెడ్డి, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# ఎనగందుల నారాయణ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎస్. ఆర్ .ఆర్.



**రాయపర్తి, జనవరి 29, ప్రజాజ్యోతి.**

రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు బుధవారం రాయపర్తి మండలం మైలారం గ్రామంలో ఆశ వర్కర్ గట్ల రేణుక తల్లి సంగ అనసూర్య ఇటీవల మరణించగా వారి కుటుంబన్ని పరామర్శించి 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ ను పంపిణీ చేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులుఎనగందుల మహేందర్ తండ్రి ఎనగందుల నారాయణ బుధవారం అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబనికి 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ న ఫౌండేషన్ చైర్మన్, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి సహాయంతో పంపిణీ చేసిన రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి,మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి,పాక్స్ డైరెక్టర్ గబ్బేట యాకయ్య, మండల పార్టీ నాయకులు పరుపాటి రవీందర్ రెడ్డి, బైరు యాకన్న, గుడెల్లి వెంకటయ్య, పార్టీ ముఖ్య నాయకులు కోలా సంపత్, ఎల్లస్వామి, చిర్ర దర్గయ్య, గట్ల ప్రభాకర్, గట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టిసన్ మానేటి నాగరాజు కుటుంబానికి అండగా ఉంటాం

**కేటీపిపి చీఫ్ ఇంజనీర్ ప్రకాష్**




**గణపురం ప్రజాజ్యోతి జనవరి 29** గణపురం మండలం చెల్పూర్ గ్రామానికి చెందిన ఆర్టిసన్ మానేటి నాగరాజు కుటుంబానికి అండగా ఉంటామని కేటీపిపి చీఫ్ ఇంజనీర్ ప్రకాష్ అన్నారు. కేటీపిపి సర్వీస్ బిల్డింగ్ లో ఇటీవల అకాల మృతి చెందిన ఆర్టిసన్ కార్మికుడు మానేటి నాగరాజు సంతాప సభ ఆర్టిసన్ కార్మికులు నిర్వహించగా ఈ సంతాప సభలో చీఫ్ ఇంజనీర్ ప్రకాష్ నాగరాజు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆర్టిసన్ కార్మికుడు నాగరాజు అతి చిన్న వయసులో అకాల మృతి చెందడం బాధాకర మని అతని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ని తెలిపారు.ఆర్టిసన్ కార్మికులకు కేటీపిపి లో నిర్వహిస్తున్న "అక్యూపేషనల్ హెల్త్ చెక్ అప్ ' ను అందరూ సద్వినియోగం చేసుకోవాలని, హెల్త్ విషయాల్లో జాగ్రత్తగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమం లో ఎస్. ఈ లు, డి. ఈ లు ఇంజనీర్ అసోసియేషన్ నాయకులు, వివిద ట్రేడ్ యూనియన్ నాయకులు, ఓ అండ్ ఎమ్ ఆర్టిసన్ కార్మికులు, ఆర్టిసన్ జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

# యుద్ధ ప్రతిపాదికన 6 గ్యారంటీలు అమలు చేయాలి తూతూ మంత్రంగా నిర్వహించిన గ్రామసభలు

**కొత్తపల్లి రవి సిపిఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి**

**కొత్తగూడ జనవరి29( ప్రజాజ్యోతి)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలు కై లబ్ధిదారుల ఎంపిక కోసం జరిపిన గ్రామసభలను కాంగ్రెస్ ప్రభుత్వం అవమానపరచిందని సిపిఐ ఎంల్ మాస్ లైన్ ప్రజాపందా జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. కొత్త గూడ మండల కేంద్రంలో జరిగిన మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన రవి మాట్లాడుతూ ఎంతో ప్రాధాన్యత, విశేషాలు అధికారాలు గలిగిన ప్రజల గ్రామ సభలను కాంగ్రెస్ పార్టీ చులకన చేసిందని ఆరోపించారు. ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం, ఇంటింటికి రేషన్ కార్డు, రైతు భరోసా, పెన్షన్స్ తదితర సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం జరిపిన గ్రామసభలలో చోచోగా నిర్వహించి లబ్ధిదారులను ఎందుకు ఎంపిక చేయలేదని ఆయన ప్రశ్నించారు. క్షేత్రస్థాయిలో నిజమైన లబ్ధిదారుల ఎంపికకు అవకాశం ఉన్న ఏకైక మార్గం గ్రామసభలేనని వాటిలో నిర్ణయం తీసుకోకుండా ఆ గ్రామసభలు ఎందుకు నిర్వహించినట్లని ఆయన ప్రశ్నించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నుండి మంత్రులు ఎమ్మెల్యేలు ఎంపీలు క్షణానికో తీరుగా మాట్లాడి వారి హుందాతనాన్ని కించపరచుకుంటున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన ఆరు గ్యారంటీలు



అమలుకు పూనుకొని నిజమైన లబ్ధిదారులకు న్యాయం చేయాలని రవి డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో పోడు రైతులకు హక్కు పత్రాలు ఉన్న అందరికీ రైతు భరోసాలు ఇవ్వకపోతే ఆందోళన తప్పదని అన్నారు. కొత్తగూడెం గంగారం మండలాల కార్యదర్శి పూనం ప్రభాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలతో ఆడుకుంటే గత ప్రభుత్వానికి పట్టిన గతే పడుతుందని జోష్యం చెప్పారు. ఇంకా సమావేశంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ నాయకులు గోధి సమ్మయ్య,ఈక బిక్షం మండల నాయకులు కురుసం రంగయ్య, కంగాల పాపయ్య కల్తీ ఎర్రక్క తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల యువకుల్లో క్రీడా నైపుణ్యతను పెంపొందించేందుకే క్రికెట్ క్రీడోత్సవాలు

**రాయపర్తి ,జనవరి 29 ,ప్రజాజ్యోతి.:** ఎస్. ఆర్ .ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్స్ అని క్రీడోత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని మైలారం గ్రామంలో ఎస్ .ఆర్. ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి సహాయ సహకార సౌర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా క్రికెట్ టోర్నమెంట్ ను ఫిబ్రవరి 2న ప్రారంభించనున్నట్లు నిర్వాహకులు ఉల్లెంగుల శివమణి,బొమ్మినేని గౌతమ్ రెడ్డి, గబ్బెట ప్రవీణ్ తెలిపారు. బుధవారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారుల నైపుణ్యతను వెలికి తీసేందుకు ఉపయోగ పడుతుందని అన్నారు.టోర్నమెంట్ లో పాల్గొని గెలిచినా టీమ్ లకు మొదటి బహుమతి 30,000 రూపాయలు,ద్వితీయ బహుమతి 15,000 రూపాయలు,తృతీయ బహుమతి 5000 రూపాయలు అందజేస్తామని తెలిపారు.పోటీలలో పాల్గొనే జట్టు ఎంట్రీ ఫీజు 1000 రూపాయల మేనేజ్మెంట్ కు కట్టి పోటీలో పాల్గొనాలని అన్నారు.

# ఏ ఆర్ ఎస్ఐ లింగారావుకు పితృ వియోగం

**మృతిని కుటుంబాన్ని పరామర్శించిన నాగుర్ల**

**మొగుళ్లపల్లి జనవరి 29 ప్రజాజ్యోతి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళపల్లి మండల కేంద్రంలోని ఆరేపల్లి లో ములుగు లో ఏ ఆర్ ఎస్ ఐ గా పనిచేస్తున్న మొగుళ్ళపల్లి వాస్తవ్యులు లాడే లింగారావు గారి తండ్రి రాజేశ్వరరావు అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం సాయంత్రం మృతి చెందగా ఈ విషయం స్థానికుల ద్వారా సమాచారం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్ రావు బుధవారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి రాజేశ్వర్ రావు భౌతికాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళు లర్పించి ఏ ఎస్ ఐ లింగారావు ను ఓదర్చారు. ఆయన వెంట జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, చిట్యాల మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొడారి రమేష్ యాదవ్,జెండా రాజేష్, మొగుళ్ళపల్లి మాజీ సర్పంచ్ ధర్మారావు, బిఆర్ఎస్ నాయకులు లక్ష్మణ్, గుడిమల్ల రమేష్,ఆరే సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# వేగంకన్నా ప్రాణం మిన్న" అనే విషయాన్ని ప్రతి పౌరుడు గుర్తుంచుకోవాలి





జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య.

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: జనవరి 29, ప్రజా జ్యోతి:** వేగంకన్నా ప్రాణం మిన్న" అనే విషయాన్ని ప్రతి పౌరుడు గుర్తుంచుకోవాలని, తనపై ఆధారపడి ఉన్న కుటుంబ సభ్యుల గురించి ఆలోచించాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య పేర్కొన్నారు. చిన్న చిన్న నిర్లక్ష్యమైన తప్పిదాల కారణంగా ప్రతి ఏటా ఎన్నో కుటుంబాలు రోడ్డు ప్రమాదాల కారణంగా విలువైన ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం కలెక్టర్ సమావేశ మందిరంలో నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో గ్రామీణ వాలంటీర్లకు, స్వయం సహాయక సంఘాలకు జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా ఒక్కరోజు అవగాహన కార్యక్రమాన్ని కలెక్టర్ సమావేశా మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పట్టణ ప్రాంతంతో పాటు గ్రామీణ ప్రజలలో ట్రాఫిక్ నిబంధనలు అవగాహన లోపం వలన తరచూ రోడ్డు ప్రమాదాలు సంభవించడం జరుగుతుందని వాటిని నివారించేందుకు గాను నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ట్రాన్స్పోర్ట్ మరియు వరంగల్ పోలీస్ కమిషనర్ సహకారంతో ఈ నెల 17 నుండి 31 జనవరి వరకు రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించ పబడుతున్నాయని కలెక్టర్ తెలిపారు. నెహ్రూ యువ కేంద్ర డిప్యూటీ డైరెక్టర్ అన్వేష్ మాట్లాడుతూ హన్మకొండ జిల్లా పరిధిలోని గ్రామీణ వాలంటీర్లకు. స్వయం సహాయక సంఘాలకు శిక్షణ ఇవ్వడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో పూర్తి అవగాహన కల్పించేందుకు దోహదపడగలరని అభిలాషించారు. ఈ సమావేశంలో ట్రాన్స్పోర్ట్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ పుప్పాల శ్రీనివాస్, ట్రాఫిక్ ఏసిపి ముప్పాల శ్రీనివాస్ , ఏపీడి సుధీర్ , జిల్లా ట్రెజరీ అధికారి శ్రీనివాసరావు, సిఐ సీతారెడ్డి, నేషనల్ యూత్ అవార్డు గ్రహీత ఆకలపల్లి మధు, జేడీఎం శ్రీనివాస్, ఎస్సై రామారావు తదితరులు పాల్గొన్నారు.

## కూలి తల్లులారా..! జరభద్రం..! సీఐ హరికృష్ణ

**వ్యవసాయ కూలీలకు, డ్రైవర్లకు పోలీసుల అవగాహన**

**అధిక లోడుతో వెళ్లి ప్రాణాల మీదికి తెచ్చుకోకండి**

**ప్రమాదాల పట్ల సూచనలు చేసిన సిఐ హరికృష్ణ**



**కమలాపూర్ జనవరి 29 ప్రజా జ్యోతి న్యూస్ :** వ్యవసాయ పనులు చేసే కూలీ తల్లులారా జరభద్రమని, కూలి పనులకు వెళ్లే సమయంలో టాటా ఏసీలు, ట్రాక్టర్లు ఇతర వాహనాలను అధిక లోటుతో ప్రమాదాలకు గురికాకుండా జాగ్రత్తలు వహించాలని కమలాపూర్ సిఐ హరికృష్ణ అవగాహన కల్పించారు. హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ కూడలి వద్ద టాటా ఏసీ లో కూలి పనులు ముగించుకొని వస్తున్న కూలీలకు వాహనాల డ్రైవర్లకు సిఐ హరికృష్ణ అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ హరికృష్ణ మాట్లాడుతూ.. రెండు రోజుల క్రితం గూడూరు శివారులో కూలీ తల్లులు టాటా ఏసీ లో వెళుతూ ఆర్టీసీ బస్సులు ఢీ కొట్టిన ఘటన గూర్చి వివరించారు 20 మంది కూలీలకు గాయాలవడంతో పరిస్థితి పై దృష్టి సారిస్తున్నామన్నారు. వ్యవసాయ పనులకు వెళ్లేటప్పుడు జాగ్రత్తలు వహించి వాహనాలు నడిపే వారి పట్ల ఒక కన్నేసి ఉండాలన్నారు. డ్రైవర్లు మద్యం తాగి వాహనాలు నడిపితే ప్రమాదాలు జరిగి వందల కుటుంబాలు రోడ్డు మీద పడతాయని గుర్తు చేశారు. వాహనాలలో వ్యక్తులు అధిక లోడుతో ప్రమాదాలకు గురి కావద్దని సూచించారు. నిబంధనలు రోడ్డు నియమాలను తప్పనిసరిగా తెలుసుకుని వ్యవహరించాలని సూచించారు లేని పక్షంలో కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ పరామర్శ



**పరకాల, జనవరి 29, ప్రజా జ్యోతి:** పరకాల మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి తండ్రి రేగూరి వెంకట్ రెడ్డి గత కొన్ని రోజుల క్రితం మరణించగా బుధవారం వారి చిత్రపటానికి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రిటైర్డ్(వి ఆర్ యస్) ఐపీఎస్ అధికారి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్. వారితోపాటు మాజీ కౌన్సిలర్లు, స్వేరో నాయకులు మరియు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిధులా.. కాంగ్రెస్ నిధులా ..?

**ఎమ్మెల్సీ కోడ్ వచ్చినా సిసి రోడ్లు ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు**

**మండి పడుతున్న ప్రతిపక్ష నాయకులు**

**ఆత్మకూరు, జనవరి 29, ప్రజాజ్యోతి:** ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ నిబంధన ఉండగా ఆత్మకూరు మండలం తిరుమలగిరి గ్రామంలో ప్రభుత్వ నిధులతో నిర్మించే సిసి రోడ్ నిర్మాణ పనులకు సంబంధించిన శిలాఫలకాన్ని పలువురు కాంగ్రెస్ నాయకులు ప్రారంభించడం మండల ప్రజలను ఆశ్చర్యానికి గురిచేస్తుంది. బుధవారం ఆత్మకూరు మండలంలోని 9 గ్రామాల్లో సిసి రోడ్లకు సంబంధించి అభివృద్ధి శిలాఫలకాలను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ప్రారంభించాల్సి ఉండగా.. ఎన్నికల కోడ్ నిబంధన వల్ల శంకుస్థాపన కార్యక్రమాలను రద్దు చేశారు. అనంతరం కొన్ని గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు కొబ్బరికాయలు కొట్టి శిలాఫలకాలు ఆవిష్కరించారు. దీనిపై పలువురు మండల ప్రజలు అసహన వ్యక్తం చేశారు. ఈ విషయం మండలంలో చర్చనీయాంశంగా మారింది. ప్రతిపక్ష పార్టీలు సైతం ఈ విషయంపై మండిపడుతున్నాయి.




## సెరికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ కు ఘన సన్మానం



**భీమదేవరపల్లి జనవరి 29 ప్రజాజ్యోతి....** సెరికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్గా పదోన్నతి పొందిన మండలానికి చెందిన మహమ్మద్ రషీద్ను కొత్తపెల్లి గ్రామస్తులు ఘనంగా బుధవారం మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ రషీద్ కరీంనగర్ జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ సెరికల్చర్ ఆఫీసర్ గా ప్రమోషన్ రావడంతో కొత్తపల్లి గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు అందరూ ఆత్మీయ సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా అధికారిగా తమ గ్రామానికి చెందిన రషీద్ కు ప్రమోషన్ రావడం తమకు గర్వకారణం అని అన్నారు. భవిష్యత్తులో మరెన్నో పదోన్నతులు పొంది తన సేవను కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మండల సురేందర్, బి.ఆర్.ఎస్ నాయకులు రాగం రమేష్, లింగస్వామి, నాగుల మహేష్ చంద్ర శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

## పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



**వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరకుడు వెంకటయ్య.**

**రాయపర్తి, జనవరి 29, ప్రజాజ్యోతి:** పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సుడు వెంకటయ్య అన్నారు. బుధవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ, వర్ధన్నపేట ఆధ్వర్యంలో మహబూబ్నగర్ గ్రామం, రాయపర్తి మండలం నందు ఉచిత పశు వైద్య శిబిరం ఏర్పాటు చేయనైనది. ఈ కార్యక్రమంను నరుకుడు వెంకటయ్య, చైర్మన్ వ్యవసాయ మార్కెట్ కమిటీ , వర్ధన్నపేట గారు, శ్రీ సరికొండ కృష్ణా రెడ్డి, వైస్ చైర్మన్ ప్రారంభించారు.ఈ కార్యక్రమను ఉద్దేశించి నరుకుడు వెంకటయ్య, చైర్మన్ మాట్లాడుతూ వర్ధన్నపేట మార్కెట్ పరిధిలో మూడు మండలాలు కలవని ఈ మూడు మండలాల్లో ఏదైనా ఒక గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని,ఇప్పటికే ఐన వోలు లోని రాయపర్తి మండలంలో పశు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయనైనదని మిగిలిన వర్ధన్నపేట మండలంలో త్వరలోనే పశు వైద్య శిబిరం ఏర్పాటు చేస్తామని రైతులు ఇట్టి దానిని సద్వినియోగం చేసుకోగలరని తెలియజేసినారు. ఇట్టి కార్యక్రమంలో పుల్లూరు దామోదర్, సభ్యులు , ఖాజా మియా, సభ్యులు , ఎద్దు శ్రీను, సభ్యులు ,నాను నాయక్, సభ్యులు , డాక్టర్ వి. శృతి, రాయపర్తి , , డాక్టర్ యం.రాజేందర్, వర్ధన్నపేట , ,డాక్టర్ జి.సుధారాణి , పేరికవేడు , గోపాలమిత్ర సిబ్బంది, మార్కెట్ సిబ్బంది మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## మానవ హక్కుల సంఘం స్టేట్ ఎక్సక్యూటివ్ చైర్మన్– యాదగిరి

**నర్సంపేట/ప్రజాజ్యోతి :** ప్రపంచ మానవ హక్కుల సంఘం జాతీయ చైర్మన్,బోర్డు అఫ్ డైరెక్టర్స్ ఆదేశాలమేరకు, వరంగల్ జిల్లా నర్సంపేట చెందిన,యాదగిరి తెలంగాణ స్టేట్ ఎక్సక్యూటివ్ చైర్మన్ గా నియమించడం జరిగింది.కావున కుటుంబ సభ్యులు అందరూ శు భాకాంక్షలు తెలిపినారు.



# ఎమ్మెల్యే కేఆర్ నాగరాజును కలిసిన వరంగల్ ఏఎంసీ నూతన చైర్మన్

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: జనవరి 29, ప్రజా జ్యోతి.**

హనుమకొండ సుబేదారి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ నియమితులైన ఎర్ర ప్రియాంక - పులి అనిల్ లు బుధవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజుకు బుక్స్ మరియు పుష్పగుచ్చం అందజేసి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే చైర్మన్ కు శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు.



# శ్రీ రామ సీడ్స్ మిరప రకాలతో రైతులకు కనక వర్షం

**యశిక రకం విత్తనాలతో అధిక దిగుబడి.**

**క్షేత్ర ప్రదర్శన నిర్వహించిన శ్రీ రామ సీడ్స్ రిజనల్ మేనేజర్ మాధవరెడ్డి.**

**పరకాల, జనవరి 29, ప్రజా జ్యోతి.**

పరకాల మండలం లోని వెల్లంపల్లి గ్రామంలో శ్రీ రామ సీడ్స్ కంపెనీ వారి ఆధ్వర్యంలో రైతులకు తమ కంపెనీ యశిక హైబ్రిడ్ మిరప రకాన్ని సాగు చేసిన రైతు కొత్తపల్లి కిషన్ వ్యవసాయ క్షేత్రం లో రైతు పదర్శన నిర్వహించారు. శ్రీ రామ సీడ్స్ కంపెనీ రిజనల్ మేనేజర్ మాధవరెడ్డి రైతులతో మాట్లాడుతూ శ్రీ రామ రకం విత్తనాలను ఎంపిక చేసుకొని పంటలు సాగు చేయడంతో అధిక దిగుబడి పొంధవచ్చునని, కొత్తపల్లి కిషన్ శ్రీ రామ సీడ్స్ కంపెనీ యశిక మిరప రకం విత్తనాలను సాగు చేసారని తెలిపారు. శ్రీ రామ సీడ్స్ కంపెనీ ఎటువంటి వాతావరణ పరిస్థితుల నైనా తట్టుకుంటుందని. తెగుళ్ల బెడద ఉండదని, దీంతో రైతులకు పెట్టుబడి తక్కువ అవుతుందన్నారు. పెట్టుబడి భారం తగ్గి అధిక దిగుబడి పొందవచ్చని, తక్కువ శ్రమతో రైతులు ఆర్థికంగా ఎదిగేందుకు దోహదపడుతుందని తెలిపారు. ప్రస్తుత మార్కెట్లో




శ్రీ రామ సీడ్స్ కంపెనీ రకం మిరపకాయలకు మంచి ధర పలుకుతున్నట్లు శ్రీ రామ సీడ్స్ కంపెనీ రిజనల్ మేనేజర్ మాధవరెడ్డి తెలిపారు. ఈ రైతు క్షేత్ర ప్రదర్శనలో సుమారు 500 రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు సెల్స్ ఆఫీసర్స్ చిరంజీవి, సంపత్, రామకృష్ణ, పవన్ రెడ్డి, మోహన్ జీ, డిస్ట్రిబ్యూటర్స్ స్థానిక రైతులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న ఎంజేపి విద్యార్థుల క్షేత్ర పర్యటన...

**భీమదేవరపల్లి జనవరి 29 ప్రజాజ్యోతి...**



హనుమకొండ జిల్లా కమలాపూర్ లోని మహాత్మ జ్యోతిబాపూలే బీసీ సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల విద్యార్థులు తమ క్షేత్ర పర్యటనలో భాగంగా బుధవారం ములకనూరు మహిళా స్వశక్తి పాల డైరీ, ముల్కనూరు రైతు సహకార గ్రామీణ బ్యాంకు, జిన్నింగ్ మిల్లు వాటిలో పత్తి బెళ్ళు ఏర్పడటం, కొత్తపల్లిలోని విత్తనోత్పత్తి కేంద్రాన్ని సందర్శించి అనంతరం కొత్తకొండ వీరభద్ర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడ జరుగుతున్న తీరును విద్యార్థులు పరిశీలించారు వాటి వివరాలను అక్కడ సిబ్బంది చెప్తుంటే నమోదు చేసుకున్నారు. పాల డైరీలో పాలను సేకరించేవిధానం, పాశ్చరైజేషన్ ప్యాకింగ్ తయారీ, విధానం, ఇతర తీపి పదార్థాల తయారీని కూడా విద్యార్థులకు అక్కడి సిబ్బంది వివరించారు. మహిళా స్వ శక్తి డైరీ సాధించిన ప్రగతి, విజయాలు, ప్రస్థానం రికార్డులు పాల ఉత్పత్తిలో పురోగమిస్తున్న తీరును డాక్యుమెంటరీ ద్వారా వివరించారు. తదనంతరం గ్రామీణ సహకార బ్యాంకులో విద్యార్థులకు




ప్రొజెక్టర్ ద్వారా ముల్కనూరు గ్రామీణ బ్యాంకు నేపథ్యాన్ని వివరించారు. అక్కడి నుంచి నేరుగా కొత్తపల్లిలో గల విత్తనోత్పత్తి కేంద్రానికి చేరుకొని విత్తన ఉత్పత్తి ప్రక్రియ ఎలా జరుగుతుంది..? దానిలోని అంశాలు, ప్యాకింగ్ తదితర విషయాలను విద్యార్థులు పరిశీలించారు. విద్యార్థుల క్షేత్ర పర్యటన చాలా ఆహ్లాదంగా ఆనందంగా జరిగింది. ఈ పాఠశాల "పీఎం శ్రీ" పథకంలో ఎంపికైనందున విద్యార్థులకు క్షేత్ర పర్యటనలు, సందర్శనలు చేయాల్సి ఉన్నందున గ్రామీణ నేపథ్యం, రైతుల పరస్పర సహకారం,ఆర్థిక స్వావలంబన దృష్ట్యా ఆసియా ఖండంలోనే రెండో అతిపెద్ద బ్యాంకుకు పేరు ప్రఖ్యాతి గడించిన బ్యాంకుకు తీసుకురావడం జరిగింది. అదేవిధంగా కొత్తకొండ వీరభద్ర స్వామి దేవస్థానంలో విద్యార్థులు ఉపాధ్యాయులు ప్రత్యేక పూజలు ఈ కార్యక్రమంలో కమలాపూర్ ఎంజే పీ బాలుర గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ తాడూరి రవీందర్, వైస్ ప్రిన్సిపల్ మంగ,సుమారు 700 మంది విద్యార్థులు, 30 మంది ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు, సంగీతం, హస్తకళలు,చిత్రలేఖనం,ఆరోగ్య పర్యవేక్షకులు, పాఠశాల సిబ్బంది ఈ క్షేత్ర పర్యటనలో పాల్గొన్నారు.


## ప్రభుత్వాలు మారుతున్నాయి.. పాలకులు మారుతున్నారు..

**కానీ మా కాలనీలో రోడ్లు మాత్రం మారలేదు**

**పర్వతగిరి, జనవరి 29 (ప్రజాజ్యోతి):** పర్వతగిరి మండలం వడ్లకొండ గ్రామంలోని ఎస్సీ కాలనీలలో సీసీ రోడ్లు పోయడానికి గత పాలకులు విస్మరించారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఎం గా చంద్రబాబు నాయుడు పనిచేసిన కాలంలో వేసిన రోడ్లే తప్ప నేటి వరకు పట్టించుకున్న పాపాన పోలేదని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం అయినా సిసి రోడ్లను వేయించాలని కాలనీ ప్రజలు కోరుతున్నారు. ముఖ్యంగా వడ్లకొండ గ్రామంలోని ఆర్ అండ్ బి రోడ్డు నుండి మంద కొమురుమల్లు ఇంటి వరకు, ఆర్ అండ్ బి రోడ్డు నుండి వల్లందాస్ ఉప్పలయ్య ఇంటి వరకు, ఆర్ అండ్ బి రోడ్డు నుండి కందిక చేరాలు ఇంటి వరకు, చెరువు రోడ్డు నుండి వల్లందాస్ ఉప్పలయ్య ఇంటి నుండి వల్లందాస్ ఏలియా ఇంటి వరకు గల ఎస్సీ కాలనీలలో సిసి రోడ్లు లేక ఇబ్బంది పడుతున్నామని, వెంటనే యుద్ధ ప్రాతిపదికన సిసి రోడ్లు వేయించాలని కోరుతున్నారు. వర్ధన్నపేట నియోజకవర్గం ఎస్సీ రిజర్వేషన్ పొందినప్పటి నుండి ఎస్సీ సామాజిక ఎమ్మెల్యేలు అధికారం చేపడుతున్నారే తప్ప, ఎస్సీ కాలనీలను పట్టించుకున్న పాపాన పోలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గత పాలకులకు సరి అయిన గుణపాఠం చెప్పామని, ఈ ప్రభుత్వం అయినా వెంటనే సి.సి రోడ్లు వేయించాలని, లేనిచో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గుణపాఠం తప్పదని హెచ్చరించారు.



# నాగుర్ల పరామర్శ



**పరకాల, జనవరి 29, ప్రజా జ్యోతి:** పరకాల మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రేగూరి విజయపాల్ రెడ్డి తండ్రి రేగూరి వెంకట్ రెడ్డి ఇటీవల మృతి చెందగా బుధవారం రోజు వెంకటరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి కుటుంబ సభ్యులను పరామర్శించిన తెలంగాణ రైతు విమోచన మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు. ఆయనతో పాటు అరె సంక్షేమ సంఘం నాయకులు జెండా రాజేష్, మారుడోజు రాంబాబు, కౌడకాని నరసింగరావు, హింగే భాస్కర్, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రమంత్రి బండి సంజయ్ చిత్రపటానికి పాలాభిషేకం

**కమలాపూర్ జనవరి 29 ప్రజా జ్యోతి న్యూస్**



హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రములో బస్టాండ్ కూడలి వద్ద కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు ఈ కార్యక్రమం లో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ర్యాకం శ్రీనివాస్ మాట్లాడుతూ గద్దర్ కు పద్మశ్రీ అవార్డు ఎందుకు ఇవ్వలేదని ముఖ్యమంత్రి అనడం విడ్డూరంగా ఉందని అన్నారు..ఆయనకు ఎందుకు ఇవ్వాలో తెలుపాలని బండి సంజయ్ కుమార్ అన్నందుకు కాంగ్రెస్ నాయకులు కేంద్ర మంత్రి దిష్టి బొమ్మ దహనం చేయడం సిగ్గుమాలిన చర్య అని కమ్యూనిస్టు బావాజాలాలతో విప్లవ సాహిత్యం వెంట బెట్టుకొని తిరుగుతూ ఎంతో మంది చదువుకున్న యువతను అడవి బాట పట్టించిన గణత గద్దర్ ది అని ఆరోపించారు... కాంగ్రెస్ మైండ్ గేమ్ రాజకీయాలు చేస్తున్నారని ఇచ్చిన హామీలను పక్కన పెట్టి పద్మశ్రీ ల పేరుతో రాజకీయం చేస్తున్నారని .. పైలట్ ప్రాజెక్టు ల పేరుతో అసలు ఎగ్గొట్టి కొసరు ఇవ్వాలని చూస్తున్నారని ఈ రోజుల్లో ప్రజలు అంత అమాయకులు కాదని తగిన సమయం లో కాంగ్రెస్ కు కర్రుకాల్చి వాత పెడుతారన్నారు ... ఈ కార్యక్రమంలో.. బిజేపీ నాయకులు భోగి భిక్షపతి.మాజీ సర్పంచ్ సారయ్య.జెట్టి సారంగ పాణి ఇనుగాల రత్నాకర్ చేలిక శ్రీనివాస్ భూపతి ప్రవీణ్ %ఎం% రాజ్ మహ్మద్ జక్కుల రమేష్ పెండ్యాల ప్రభాకర్. రావుల ఆకాశ్ .మెడిపెల్లి రాజు చిట్టి సుందరయ్య బండారి సుధాకర్. తుర్పటి భాస్కర్ బుర్ర కుమార్ వరికోలు రాజేందర్ గోళ్ళ తిరుపతి బొల్లెన శివ తోట రాంప్రసాద్ రవి అత్తే అన్వేష్ రావిచందర్ మంద కుమార్ జక్కుల మహేష్.చీరాల రాంబాబు తదితరులు. పాల్గొన్నారు.

## సిఐటియు డైరీ క్యాలెండర్ ఆవిష్కరించిన సి ఈ ప్రకాష్

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 29** గణపురం మండలం చెల్పూర్ కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్టులోహో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయ్ యూనియన్ సిఐటియు డైరీ క్యాలెండర్ ను బుధవారం కెటిపిపి. చీఫ్ ఇంజనీర్ ప్రకాష్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా సిఐటియు అధ్యక్షులుహోబంధు సాయిలు. కార్యదర్శి రమేష్. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలువేరు మల్లయ్య. బ్రాంచ్ సిఐటియు అధ్యక్షులుహోఇనుగాల కుమార్. రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ కొడపాక కిరణ్. తుండ్ల సురేష్. బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి కృష్ణమూర్తి సురేష్ మారపల్లి భూమయ్య. నారాయణ. అనిల్ . పాల్గొన్నారు.



# ఓట్లు మావే  సీట్లు మావే...బీసీలంతా ఏకతాటిపైకి రావాలి

**చలో వరంగల్ బిసి గర్జన**

**భీమదేవరపల్లి జనవరి 29 ప్రజా జ్యోతి....**



బీసీలంతా ఏకమైతేనే అధికారాన్ని సులభంగా చేపట్టవచ్చని టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి సంగం రెడ్డి సుందర్ రాజ్ యాదవ్ అన్నారు. బుధవారం మండలంలోని ముల్కనూరు ప్రజా గ్రంథాలయంలో బీసీల సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసి ఆయన మాట్లాడుతూ...ఫిబ్రవరి 2న హనుమకొండ సుబేదారిలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జరిగే బీసీల రాజకీయ యుద్ధభేరి మహాసభను విజయ వంతం చేయాలని పిలుపు నిచ్చారు. అధికారాన్ని చలాయిస్తున్న ఉన్నత కులాలు బీసీలు సంఘటితం కాకుండా వారిని కులవృత్తులు చేసుకోమని, నామమాత్రపు తాయిలాలు ప్రకటిస్తూ అధికారానికి దూరం చేస్తూ వొచ్చాయ న్నారు. అందుకే వోట్లు మావే.. సీట్లు మావే.. అన్న నినాదంగా యుద్ధభేరి మోగించేందుకు వారు సిద్ధమయ్యామని తెలిపారు. బీసీ నిరుద్యోగులకు. భారీ బహిరంగ సభకు లక్షలాదిగా విచ్చేసి సభను విజయవంతం చేయాల్సిందిగా బీసీ నేతలను విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వంగ రవీందర్ గౌడ్, డాక్టర్ ఏ తిరుపతి, శ్రీనివాస్, జక్కుల రమేష్ కుమార్ యాదవ్ , సంఘ సంపత్ కుమార్ యాదవ్, ఊస కోయిల ప్రకాష్ , దొంగల కొమురయ్య,పృథ్వి రాజ్ గౌడ్, రవి, పద్మ, రమేష్, మండల సురేందర్, మండల బిసి నేతలు పాల్గొన్నారు.

## స్పెషల్ చీఫ్ సెక్రటరిని కలిసిన జిల్లా కలెక్టర్

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: జనవరి 29, ప్రజా జ్యోతి.**



టి ట్రాన్స్ పోర్ట్, ఆర్ అండ్ బి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ  వికాస్ రాజ్‌ను జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందించారు. బుధవారం హనుమకొండ జిల్లాకు చేరుకున్న స్పెషల్ చీఫ్ సెక్రటరీని రహదారులు భవనముల శాఖ అతిధి గృహంలో కలిసి పూల మొక్కను అందించనైనది. వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారదాదేవి, రహదారులు భవనాల శాఖ చీఫ్ ఇంజనీరు రాజేశ్వర రెడ్డి, హనుమకొండ రెవెన్యూ డివిజనల్ అధికారి రాథోడ్ రమేష్ తదితరులు ఉన్నారు.

# పొదుపు చేయండి ధీమాగా జీవించండి

**సంఘ వ్యవస్థాపకులు నీలా రవీందర్** .



**ఆత్మకూరు, జనవరి 29, ప్రజాజ్యోతి:** పొదుపు చేయండి ధీమాగా ఉండండి అని 'చేయూత పురుషుల పరస్పర సహకార  సంఘు' వ్యవస్థాపకులు నీల రవీందర్ పిలుపునిచ్చారు. చేయూత పురుషుల పొదుపు సంఘం ద్వితీయ వార్షిక మహాసభ హౌజుబుజుర్గు గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణంలో బుధవారం సంఘ అధ్యక్షులు నీల రవీందర్  అధ్యక్షతన నిర్వహించారు. ఈ మహాసభకు హాజరైన సంఘ సభ్యులందరికీ లెక్కలతో కూడిన వ్రాతపూర్వక మైనటువంటి వివరాలు అందరికీ అందించి చదివి వినిపించి ఆమోదం పొందడం జరిగినది. ఈ సందర్భంగా సంఘ వ్యవస్థాపకులు  రవీందర్ మాట్లాడుతూ 2022 నవంబర్లో ఏర్పడినటువంటి సంఘం ఇప్పటివరకు 300 మందితో పది లక్షల రూపాయలు నిధులు సమకూర్చుకోవడం జరిగిందన్నారు. గ్రామంలో ఉన్న ప్రతి పౌరునికి సంఘంలో సభ్యత్వం ఇవ్వడం జరుగుతుందని సభ్యత్వం పొందినటువంటి సభ్యులు వారి కుటుంబ ఆర్థిక అవసరాలు తీర్చుకోవడం కోసం సంఘం నుండి  అప్పులు ఇవ్వడం జరుగుతుందన్నారు. అప్పు తీసుకున్నటువంటి సభ్యులు సక్రమంగా తన యొక్క అప్పును పొదుపును ప్రతినెల సక్రమంగా చెల్లించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. 26 నెలల క్రితం ఏర్పడిన సంఘము  నిధులు 10 లక్షల రూపాయలు సమకూరినయని, ఈ సంవత్సరం 117 మందికి పదిహేను లక్షల రూపాయల అప్పులు ఇచ్చి అవసరాలు తీర్చడం జరిగిందని, రెండు లక్షల రూపాయలు సంఘానికి ఆదాయం రావటం జరిగినదని తెలిపారు. ప్రతి సభ్యునికి బోనస్ రూపంలో తిరిగి వారి ఖాతాకి జమ చేయడం జరుగుతుందన్నారు. భవిష్యత్తులో సభ్యత్వాన్ని పెంచి అప్పు అర్హత కూడా పెంచి వారి  కుటుంబ అవసరాలు తీర్చే విధంగా ఈ సంఘం తోడ్పాటిస్తుందని. మృతి చెందిన సభ్యుల కుటుంబాల మీద భారం పడకుండా ఇన్సూరెన్స్ పరంగా కూడా అవకాశాలు కల్పించడం జరిగిందన్నారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా స్థానిక సీఐ సంతోష్ కుమార్ హాజరై మాట్లాడుతూ.. 600 మందితో సంఘం ఏర్పాటు చేసి దాదాపు 45 లక్షల నిధులతో ఇలాంటి షూరిటి లేకుండా సభ్యులకు అప్పులు ఇవ్వడం హర్షించదగ్గ విషయమని సంఘ అధ్యక్షులకు పాలకవర్గానికి సభ్యులకు అభినందించారు. సంఘం ఇలాగే కొనసాగి గ్రామ ప్రజలంతా ఆర్థిక అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అతిథులుగా నేరేడుపల్లి సంఘ అధ్యక్షులు ప్రభాకర్, ఘణకులు పూర్ణ చందర్, సంఘ ఉపాధ్యక్షులు బొడిగ రాంబాబు, సంఘ పాలకవర్గ సభ్యులు సయ్యద్ మౌల, సయ్యద్ కరీం, సయ్యద్ మౌలా, గుండెబోయిన రాజు, నీలం కుమార్, షేక్ హుస్సేన్, దుప్పటి శంకర్, షేక్ అఫ్జల్, సంఘ సభ్యులు 250 మంది  పాల్గొన్నారు

## వేతనాలు చెల్లించాలని వినతి పత్రం

**ఆత్మకూరు, జనవరి 29, ప్రజాజ్యోతి:** వేతనాలు చెల్లించాలని ఉపాధి హామీ ఉద్యోగులు ఎంపిడీవో కు వినతి పత్రం సమర్పించారు. బుధవారం ఏపివో రాజిరెడ్డి ఆధ్వర్యంలో ఎంపిడీవో కు వినతి పత్రం ఇచ్చారు. ఆత్మకూర్ మండలం మరియు గ్రామ స్థాయిలో విధులు నిర్వహిస్తున్న  ఉపాధి హామీ సిబ్బంది అయినటువంటి ఏ.పి.ఓ, ఈసి, టిఏలు, సిఓలు  మరియు ఫీల్డ్ అసిటెంట్లు పగలనక, రాత్రనక పనులు చేస్తున్నప్పటికీ గత మూడు నెలలుగా జీతాలు లేనందున కుటుంబ పోషణ ఇబ్బందిగా మారిందని నిరసన తెలుపుతూ ఎంపీడీఓ  శ్రీనివాస్ రెడ్డి కి వినతి పత్రాన్ని సమర్పించారు. ఇట్టి విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరడం జరిగింది. జీతాలు చెల్లించి తమను ఆదుకోవాలని వారు కోరారు. దీనికి ఎంపీడీఓ గారు సానుకూలంగా స్పందించి పై అధికారుల దృష్టికి తీసుకెళ్తానని  తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఏపిఓ డి. రాజిరెడ్డి, టిఏ లు సురేష్, శ్రీధర్, సిఓ లు రాజు, మధు పాల్గొన్నారు.



## 100 లీటర్ల గుడుంబా, ఇద్దరు వ్యక్తులు అరెస్ట్,



**శాయంపేట జనవరి 29 ప్రజా జ్యోతి** :100 లీటర్ల గుడుంబా ను తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి ఒక బైక్ను స్వాధీనం పరుచుకున్నట్లు ఎస్సై పరమేష్ తెలిపారు. బుధవారం మండలంలోని కొప్పుల గ్రామంలో పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తున్న క్రమంలో గంగిరేణి గూడెం గ్రామానికి చెందిన అజ్మీర రాజు, గుగులోతు రాజు బైక్ పై 50 వేల విలువగల గుడుంబాను తరలిస్తున్న క్రమంలో పోలీసులు అనుమానంతో  బైకును ఆపి తనిఖీ చేయగా వారి వద్ద నుండి 100 లీటర్ల గుడుంబా ఒక బైక్ ను స్వాధీన పరుచుకొని ఇద్దరిని అరెస్టు చేసి పరకాల ఎక్సైజ్ అధికారులకు అప్పగించడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.

## గద్దర్ ను విమర్శించడం తెలంగాణ ఉద్యమాన్ని కించపరచడంమే

**కాంగ్రెస్ పార్టీ  నాయకులు  అకినపల్లి శ్రీకాంత్**



**హనుమకొండ జిల్లా** కమలాపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ నేత ఆకినపల్లి శ్రీకాంత్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. కేంద్ర హెూం శాఖ సహాయక మంత్రి  బండి సంజయ్ ప్రజా యుద్ధనౌక గద్దర్ ను అవమానించేలా అనుచిత  వాక్యాలు చేసారు, ఆ వాక్యాలను బండి సంజయ్ వెనక్కి తీసుకోని బేషరతుగా క్షమాపణ చెప్పాలి  అని డిమాండ్ చేశారు, సాహిత్య రూపకల్పం ద్వారా తెలంగాణ రాష్ట్ర సాధనలో క్రియాశీలకంగా  ప్రజలను  చైతన్యపరుస్తూ పోరాడిన యుద్ధ నౌక గద్దర్ పై అర్థరహితంగా బండి సంజయ్ మాట్లాడడం సిగ్గుచేటున్నారు , బిజెపి నేతలను హత్య చేయించిన గద్దర్ కు అవార్డు ఇవ్వాలా అంటూ నిరాధార ఆరోపణలు చేస్తూ మీడియా సాక్షి గా మాట్లాడిన సంజయ్ కేంద్ర మంత్రిగా ఉంటూ ఆ ప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్నారు, గద్దర్ బీజేపీ వాళ్లని ఎవరినైతే చంపినారో  వాళ్ళ పేర్లు కూడా చెప్పాలి ,బిజెపి చరిత్ర దేశ ప్రజలకు స్పష్టంగా తెలుసన్నారు, గాంధీని చంపిన గాడ్సేది బిజెపి ఆర్ఎస్ఎస్ కాదా ? అని ప్రశ్నించారు బిజెపిది హత్య రాజకీయల చరిత్ర అని వారు ఎద్దేవా చేశారు, దేశంలో హిందుత్వం పేరుతో అనగారిన వర్గాల ప్రజలను గుజరాత్ ,ఉత్తర ప్రదేశ్ ,రాష్ట్రాల మారణహెూమం చేసిన బీజేపీ ఈ దేశానికి ప్రమాదమని తెలిపారు దేశం లో జరిగిన ఏ పోరాటంలో  బీజేపీ పాత్ర లేకున్నా చరిత్రను వక్రీకరించడంలో బిజెపి నీచ రాజకీయలు చేస్తూ దేశంలో మత జెండాలతో అవలబిస్తున్నరు ,అందుకే బండి సంజయ్ బహిరంగ తన మాటలను వెనక్కి తీసుకోవాలని , లేని పక్షంలో ప్రజల తగిన బుద్ధి చెప్పుతారు అని హెచ్చరించారు.

## డయల్ యువర్ డీఎం కార్యక్రమంకు గార్ల నుండి మిశ్రమ స్పందన

**గార్ల, జనవరి 29(ప్రజా జ్యోతి):** మహబూబాబాద్ డిపో నందు డయల్ యువర్ డిఎం ప్రోగ్రాంలో  మంగళవారం మధ్యాహ్నం 12 గంటల నుండి 1 గంట వరకు నిర్వహించిన కార్యక్రమంలో 21 సలహాలు సూచనలు రావడం జరిగింది అందులో ముఖ్యంగా మహబూబాబాద్ నుండి గార్ల ఖమ్మం, గార్ల నుండి వివిధ రూట్లో బస్సు సౌకర్యం కోరడం జరిగింది. అందులో నుండి గార్ల నుండి మహబూబాబాద్ కి సరి అయిన బస్ సర్వీసు లేకపోవడం దానితో పాటు గార్ల నుండి ఉదయం ఉండే ప్యాసింజర్ రైళ్లు రద్దు కావడం మూడవ రైల్వే లైన్ కొరకు పనులు కొనసాగుతుండడం వలన రైలు సౌకర్యం లేదు. జిల్లా కేంద్రం నుండి మండల కేంద్రంకి బస్ లేకపోవడం తో గార్ల ప్రజానీకం ఇబ్బంది పడుతున్నారు. డయల్ యువర్ డీఎం కార్యక్రమానికి ఫోన్ చేసిన వారు కందునూరి ఈశ్వర లింగం, తాళ్లపల్లి కృష్ణ, గద్దపాటి నరసింహారావు మరి కొంతమంది మహబూబాద్ నుండి బస్ సమస్య తీర్చాలని కోరుతూ పలు సలహాలు ,సూచనలు చేశారు. డిపో మేనేజర్ సీఎం శివప్రసాద్ సాధ్యాసాధ్యాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపినారు.



# గ్రేటర్ వరంగల్ బల్దియా సర్వసభ్య సమావేశం







- మేయర్ అధ్యక్షతన జరిగిన సమావేశం
- మాజీ ప్రధాని స్వర్గీయ డా. మన్మోహన్ సింగ్ కు కౌన్సిల్ సంతాపం
- 23 ఎజెండా అంశాలు రూ.65.8 కోట్ల అభివృద్ధి పనులకు కౌన్సిల్ ఆమోదం
- ఎక్స్ అఫిషియో సభ్యురాలిగా ప్రమాణ స్వీకారం చేసిన వరంగల్ లోక్ సభ సభ్యురాలు డా. కడియం కావ్య
- బల్దియా పరిధిలోని పేద రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ రైతు భరోసా అమలుకు కౌన్సిల్ ఏకగ్రీవ తీర్మానం

**వరంగల్ సిటీ, జనవరి 29 (ప్రజాజ్యోతి):** బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో బుధవారం నగర మేయర్ గుండు సుధారాణి అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం జరిగింది. ఇటీవల మరణించిన మాజీ ప్రధాని స్వర్గీయ డా. మన్మోహన్ సింగ్ కు కౌన్సిల్ సంతాపం తెలిపి 2 ని.లు మౌనం పాటించింది. మేయర్ గుండు సుధారాణి అధ్యక్షతన నిర్వహించిన కౌన్సిల్ సమావేశం 23 ఎజెండా అంశాలు రూ.65.8 కోట్ల అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపింది. అనంతరం వరంగల్ లోక్ సభ సభ్యురాలు డా.కడియం కావ్య బల్దియా ఎక్స్ అఫిషియో సభ్యురాలిగా కమిషనర్ ప్రమాణ స్వీకారం చేయించారు. బల్దియా పరిధిలోని పేద రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ రైతు భరోసా అమలుకు కౌన్సిల్ ఏకగ్రీవ తీర్మానం చేసింది. ఈ సందర్భం గా రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు కొండ సురేఖ మాట్లాడుతూ వరంగల్ మహా నగర సమగ్రాభివృద్దే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నిధుల వరాల జల్లు కురిపించారని అన్నారు. రూ. 6100 కోట్ల రూపాయలు మంజూరు చేయడం వరంగల్ నగర చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగినన్నారు. బల్దియాలో గతంలో పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లులను చెల్లించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ. 187 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేశారన్నారు. కౌన్సిల్ సమావేశంలో ప్రతి కార్పొరేటర్ తమ సమస్యలు తెలిపే విధంగా అవకాశం కల్పించామని, వారి డివిజన్ కు చెందిన సమస్యలు పరిష్కరించుటకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. ఇటీవల ప్రతి డివిజన్ కు అభివృద్ధి కొరకు రూ. 30 లక్షలు పార్టీలకతీతంగా అన్ని డివిజన్ లకు కేటాయించడం జరిగిందని, అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, అదేవిధంగా ప్రతి డివిజన్ కు నిధుల లభ్యతను బట్టి అభివృద్ధి నిమిత్తం నిధులు మంజూరు చేయాలని మేయర్ ను కోరడం జరిగిందన్నారు. నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి మాట్లాడుతూ హైదరాబాద్ నగరంతో సమానంగా వరంగల్ మహా నగర సమగ్రాభివృద్ధి కోసం గతంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం, ఏ మంత్రి చేయని విధంగా కనివిని ఎరుగని రీతిలో గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత నవంబర్ 19 వరంగల్ నగరాభివృద్ధికి సుమారు రూ .6100 కోట్లు మంజూరు చేయడం వరంగల్ నగర చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించాలని అన్నారు. వరంగల్ నగరాన్ని ఆధునిక నగరంగా తీర్చిదిద్దుటకు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, ఎస్.టి.పి అండర్ గ్రౌండ్ కేబుల్ సిస్టం ఏర్పాటు చేయుటకు రూ. 4100 కోట్ల నిధులు కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం ఎంతో సంతోషదాయకంగా ఉందన్నారు. ఉత్తర తెలంగాణలో వ్యాపార వాణిజ్య కేంద్రంగా బాసిల్లుతున్న వరంగల్ మహానగరం నుండి విమాన రవాణా సేవల పునరుద్ధరణకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూసేకరణ కోసం రూ. 205 కోట్ల నిధులు కేటాయించడం హర్షణీయం. రానున్న రోజుల్లో వరంగల్ నగరానికి కార్పొరేట్ సంస్థలు, ఐటీ దిగ్గజాలు, పారిశ్రామికవేత్తలు వరంగల్ వైపు చూసే పరిస్థితి ఆసన్నమైందని తెలిపారు. వరంగల్ నగర సమగ్ర అభివృద్ధి కోసం అడగగానే నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క లకు ఈ సందర్భంగా వరంగల్ నగర ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. 2019 సం. నుండి పెండింగ్ లో ఉన్న రిజిస్ట్రేషన్ స్టాంప్ డ్యూటీ బకాయిలు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని, ఈ నిధులతో ఒప్పంద ఉద్యోగ కార్మికుల జీతభత్యాలు, విద్యుత్ బిల్లులు, ఈ.ఎస్.ఐ., ఈ.పి.సి, బకాయిలు చెల్లించేందుకు మార్గం సుగమమైందని అన్నారు. నగరంలోని 66 డివిజన్ లలో నిధులు లేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో డివిజన్లలో అత్యవసర అభివృద్ధి పనుల నిమిత్తం ప్రతి డివిజన్ కు రూ. 30 లక్షల చొప్పున నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. న్యూఢిల్లీలో గత నవంబర్ 23వ తేదీన జరిగిన 16వ ఆర్థిక సంఘం సమావేశానికి హాజరై నగరానికి వరద నీటి కాలువలు భూగర్భ, సరస్సులు నీటి వనరుల పునరుద్ధరణ, నీటి సరఫరా వంటి సమగ్ర అభివృద్ధికి అదనంగా 5 వేల కోట్ల రూపాయలు, బయోమైనింగ్ ప్లాంట్లను స్థాపించుటకు 50 కోట్ల రూపాయలు, స్వచ్ఛభారత్ మిషన్ ఫండ్ కింద 100 కోట్ల రూపాయలు మంజూరు చేయాలని 16వ ఆర్థిక సంఘాన్ని కోరడం జరిగిందని తెలిపారు. భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 18-25 వ తేదీ వరకు గౌరవ కార్పొరేటర్లకు, బల్దియా ఉద్యోగులకు, మీడియా ప్రతినిధులకు, కాంట్రాక్టర్లకు క్రికెట్ పోటీలతో పాటు ఇండోర్ గేమ్స్ బ్యాడ్మింటన్, మ్యూజికల్ చైర్, టగ్ ఆఫ్ వార్, కబడ్డీ, టేబుల్ టెన్నిస్ తదితర క్రీడలలో గౌరవ మహిళా కార్పొరేటర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆయా క్రీడలలో గెలుపొందిన విజేతలకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా డాక్టర్ అశ్విని తానాజీ వాకడేతో కలసి పురస్కారాలు ప్రధానం చేయడం జరిగిందని చెప్పారు. హనుమకొండ, వరంగల్ నగరాల్లో మండల, జిల్లా స్థాయి సీఎం కప్ పోటీలను విజయవంతంగా నిర్వహించుటకు గాను బల్దియా ఆధ్వర్యంలో హనుమకొండ జేఎన్ఎస్ ఇండోర్ స్టేడియంలో, వరంగల్ ఓసిటి స్టేడియంలో మరమ్మతులు, క్రీడలకు సంబంధించిన ఏర్పాట్లు, పారిశుద్ధ్యం, లైటింగ్ తదితర పనులతో పాటు క్రీడాకారులకు స్నాక్స్ అందించడం జరిగిందని తెలిపారు. ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య మాట్లాడుతూ అజాంజాహి మిల్ భవన నిర్మాణ అంశంపై తీసుకున్న చర్యలపై అధికారులు వివరణ ఇవ్వాలని కోరగా, కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే వివరణ ఇస్తూ అక్రమ నిర్మాణం జరగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని, భవన నిర్మాణ అనుమతులను రద్దు చేస్తూ నోటీసులు జారీ చేయగా వారు కోర్టును ఆశ్రయించగా, ప్రస్తుతం ఈ సమస్య కోర్టు పరిధిలో ఉందన్నారు. ఈ అంశంపై రెవిన్యూ శాఖ వారి కూడా సహకారం కావాలని కమిషనర్ కోరారు. వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా అన్ని డివిజన్లకు డివిజన్ కు 30 లక్షలు కేటాయించడం వల్ల అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. ప్రతి డివిజన్ కు మరో 30 లక్షలు చొప్పున, అదేవిధంగా ప్రతి మూడు నెలలకోసారి ప్రతి డివిజన్ కు అత్యవసర పనుల నిమిత్తం 5 లక్షల రూపాయలు కేటాయించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. సభ్యులు కౌన్సిల్ సమయం వృధా చేయకుండా తమ తమ డివిజన్ల అభివృద్ధి సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు మాట్లాడుతూ నగర పాలక సంస్థ పరిధిలో తన నియోజకవర్గానికి సంబంధించిన 31 గ్రామాలు విలీన మైనందున ఆయా గ్రామాల నిరుపేద రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందించుటకు గాను కౌన్సిల్ ద్వారా ఏకగ్రీవంగా తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపాలని కోరారు. పలువురు కార్పొరేటర్లు ఆయా డివిజన్లకు సంబంధించిన అనధికారిక నిర్మాణాలు, దోమల నివారణ వీధి దీపాలు సరిగా వెలగక పోవడం కుక్కల బెడద తదితర సమస్యలను కౌన్సిల్ దృష్టికి తీసుకురాగా సంబంధిత విభాగాల అధికారులు తగు చర్యలు తీసుకోవాలని మేయర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ పోచంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే, డిప్యూటీ మేయర్ రిజ్వానా మసూద్ షమీం, కార్పొరేటర్లతో పాటు బల్దియా కు చెందిన వివిధ విభాగాల ఉన్నతాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**మహాముత్తారం,జనవరి 29. ప్రజాజ్యోతి**



మండలంలోని కనుకునూర్ గ్రామంలో పులిసే మమత, అమలి మౌనిక రెడ్డిపల్లి గ్రామంలో అజ్మీరా రాంజీ నాయక్, జరుపుల రాజేందర్ అజ్మీర హిమ్ము నాయక్ ఇటీవల మరణించగ వారి చిత్రపటానికి మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పూలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు.ఈ సందర్భంగా హిమ్ము కుటుంబ సభ్యులు రైతు భీమా పథకం ద్వారా తమ 5 లక్షల రూపాయలు వచ్చాయని ఈ పథకం పెట్టిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఆయన వెంట జిల్లా నాయకులు జక్కు రాకేశ్ మండల నాయకులు మందల రాజిరెడ్డి పుల్ సింగ్ బోడ బాలాజీ ముడెత్తుల రవి తదితరులు ఉన్నారు.

## ఏనుమాముల మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఎర్ర ప్రియాంక

**వైస్ చైర్మన్ గా బండి జనార్దన్**

**18 మందితో పూర్తి స్థాయి కమిటీ నియామకం**





**వరంగల్ సిటీ, జనవరి 29(ప్రజాజ్యోతి):** ఆసియాలోనే అతి పెద్దదైన వరంగల్ ఏనుమాముల మార్కెట్ కమిటీని ప్రభుత్వం బుధవారం ప్రకటించింది. కమిటీ చైర్మన్ గా ఎర్ర ప్రియాంక, వైస్ చైర్మన్ గా బండి జనార్దన్ తో పాటు మొత్తం 18 మందితో పూర్తి స్థాయి కమిటీని నియామిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సభ్యులుగా గాదరబోయిన రవి, దనేకుల రాంబాబు, చల్లా వాసుదేవ రెడ్డి, గొడుగు భిక్షపతి, బాధవత్ నరసింహా నాయక్, ఆకుల రుద్రప్రసాద్, బొడ్డు ప్రదీప్ కుమార్, కత్తి సంపత్, ఎండీ సబీరా, అచ్చ నాగరాజు, దుగ్యాల గోపాల్ రావు, గజ్జెల శ్యామ్ సుందర్ తో పాటు జిల్లా మార్కెటింగ్ అధికారి, ఖిలా వరంగల్ పీఏసీఎస్ చైర్మన్, ఏడీఏ వరంగల్, గ్రేటర్ వరంగల మేయర్ ను నియమించారు. ఈ కమిటీ కాలపరిమితి రెండేళ్లు పాటు వుంటుంది.

## బాధిత కుటుంబానికి నిత్యవసర వస్తువుల పంపిణీ

- ఇల్లు కాలిన బాధితులకు ఓదార్పు
- ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్
- మాజీ జడ్పీచైర్మన్ బడే నాగజ్యోతి

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):** ములుగు జిల్లా తాడ్వాయి మండలం గోనెపల్లి గ్రామంలో ప్రమాదంలో ఇల్లు దగ్ధమైన కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి బుధవారం నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు.గత వారం రోజుల క్రితం గోనెపల్లి గ్రామంలో చెందిన రొక్కల ముత్తయ్య రామక్కల ఇల్లు అగ్నిప్రమాదంలో దగ్ధమైంది. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసివెళ్లి ఆ కుటుంబ సభ్యులకు తన వంతుగా వంటసామాగ్రి,వ oటపాత్రలు, దుస్తులు,బియ్యం తదితర వస్తువులు పంపిణీ చేశారు. .ఈ కార్యక్రమంలో



బిఆర్ఎస్ పార్టీ నేతలు రామసహాయం శ్రీనివాస్ రెడ్డి,గోపనబోయిన కొంరయ్య,జీడి బాబు,ఇర్ప విజయ,గొంది శ్రీధర్,చిడం బాబురావు,మాజీ సర్పంచ్ అరుణ,కందుకూరి సమ్మయ్య,స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వనం.. వికృత రూపం..





మొదటి పేజీ తరువాయి

ఇందు కోసం ఎన్ఆర్ఈజీఎస్, గ్రామపంచాయతీ, హరితహారం పేరుతో నిధులు మంజూరు చేసి ప్రతి పల్లె ప్రకృతి వనాల్లో నీడనిచ్చే చెట్లతో పాటు పండ్ల మొక్కలు, ప్రకృతి అందాల నిచ్చే మొక్కలను తెచ్చి నాటారు. ఇక్కడ వరకు ప్రభుత్వ లక్ష్యం బాగానే ఉన్నా దాన్ని ఆచరణలో అధికారుల చిత్తశుద్ధి లోపించడంతో అనుకున్న లక్ష్యం నెరవేరునట్లు కనిపిస్తుంది. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా పచ్చగా ఉన్న పల్లె ప్రకృతి వనాలు నేడు ఎండిపోయి వెలవెలబోతున్నాయి. పంచాయతీ కార్యదర్శుల అలసత్వంతో వాటిని నిర్వహణను గాలికొదిలేయడంతో నాలుగు సంవత్సరాల పాటు ఏపుగా పెరిగిన పల్లె ప్రకృతి వనాలు నేడు ఎండిపోయి జీవచ్ఛంలా నేలకొరిగాయి. ప్రభుత్వాలు మారడమో, అధికారుల నిర్లక్ష్యమో, ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపమో, తెలియదు కాని దోర్నకల్ మండలంలోని అన్ని పంచాయతీల్లో పల్లె ప్రకృతి వనాలు నేడు నిరాదరణకు గురై వెల వెల పోతున్నాయి. పల్లె ప్రకృతి వనాలు..దోర్నకల్ మండలంలోని 30 గ్రామపంచాయతీలు వాటి హేబిటేషన్ లో పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటు చేశారు. అందు కోసం ఎన్ఆర్ఈజీఎస్ నుండి రూ. 52 లక్షల 64 వేలు ఖర్చు చేయగా ఇందులో కూలీల(వేజ్) కోసంరూ. 32 లక్షల 48 వేలు, రూ. 20 లక్షల 16 వేలు మెటీరియల్ కోసం ఖర్చు చేశారు. అదే కాకుండా ప్రతి పంచాయతీ నుంచి కార్యదర్శులు పల్లె ప్రకృతి వనాల్లో చుట్టూ గార్డెనింగ్ కోసం అందమైన మొక్కల కొనుగోలు కోసం 30 గ్రామ పంచాయతీల్లోరూ. 30 నుంచి 45 లక్షల వరకు నిధులు ఖర్చు చేసినట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంలో కొందరు కార్యదర్శులు తమ చేతివాటం ప్రదర్శించి నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డట్లు ఆరోపణలు సైతం ఉన్నాయి.

**ఇంత ఖర్చుచేసి నేడు ఎండగట్టారు..!**

పల్లె పకృతి వనాల కోసం కోట్లు, లక్షలు ఖర్చు చేసిన ప్రభుత్వం వాటి నిర్వహణలో శ్రద్ధ పెట్టకపోవడంతో నేడు ఎండిపోయి మోడువారి పోయాయి. నాలుగు సంవత్సరాల క్రితం పచ్చగా ఉండి ప్రజలకు ఆహ్లాదాన్ని పంచిన పల్లె ప్రకృతి వనాలు నేడు ఎండిపోయి దర్శణమిస్తుండడంతో పాటు అసాంఘీక కార్యక్రమాలకు పోకిరీలకు అడ్డగా మారి పోయాయనే ఎటు చూసినా మందు సీసాలు, పేపర్ ప్లేట్లు కుప్పలు కుప్పలుగా దర్శనం ఇస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా అధికారులు మండలంలోని పల్లె ప్రకృతి వనాల దుస్థితిపై దృష్టి సారించి మండల, గ్రామ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేసి పల్లె ప్రకృతి వనాలకు గత వైభవాన్ని తేవాలని ప్రజలు కోరుతున్నారు.

## ప్రభుత్వ ఉద్యోగినుల వసతిగృహ భవన నిర్మాణాన్ని ప్రారంభానికి సిద్ధం చేయండి



**– జిల్లా కలెక్టర్ డా. సత్య శారద**

**– భవన నిర్మాణ పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలన**

**వరంగల్ సిటీ, జనవరి29 (ప్రజాజ్యోతి):** ప్రభుత్వ ఉద్యోగినుల వసతిగృహ భవనాన్ని త్వరితంగా పూర్తిచేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డా. సత్య శారద అధికారులను ఆదేశించారు. బుధవారం నగరంలోని దేశాయిపేట శివాలయం వద్ద తెలంగాణ రాష్ట్ర మహిళా కార్పొరేషన్ ఆధ్వర్యంలో 4 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న ప్రభుత్వ ఉద్యోగినుల గృహ భవన నిర్మాణ పనుల పురోగతిని క్షేత్ర స్థాయిలో పరిశీలించి, భవనం నిర్మాణం దాదాపుగా పూర్తయినందున ఫినిషింగ్ పనులు పూర్తిచేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డి ఆర్ డి ఓ కౌసల్యాదేవి, జిల్లా సంక్షేమ అధికారి, వరంగల్ మండల తహసిల్దార్ ఎండి ఇక్బాల్, మహిళ ప్రాంగణ మేనేజర్ జయశ్రీ, మెప్మా డీఎంసీ రేణుక, సిఓ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈజీఎస్ మేట్స్ నూతన కమిటీ ఎన్నిక



**కొడకండ్ల / జనగామ, జనవరి 29 (ప్రజాజ్యోతి) :** కొడకండ్ల మండలంలోని ఈజీఎస్ సీనియర్ మేట్స్ నూతన మండల కమిటీని బుధవారం సీనియర్ మేట్స్ ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడుగా గులోతు యాకు, ప్రధాన కార్యదర్శి ధరావత్ రాము, ఉపాధ్యక్షుడు ధరావత్ రాజేందర్, కార్యదర్శి బానోతు నీమా, గుగులోతు మహేష్, సలహాదారులుగా గుగులోతు మహేందర్, ధరావత్ రాము, వాంకుడోత్ బిక్షపతి, వల్లూరి మహేందర్, గుగులోతు బిక్షపతి, వాక్కొట్టు రమేష్ తదితరులకు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తగా ఏర్పాటు అయిన గ్రామపంచాయతీలో పనిచేస్తున్న ఉపాధి హామీ పథకం సీనియర్ మెట్లను ఫీల్డ్ అసిస్టెంట్లుగా ప్రమోట్ చేయాలని అన్నారు.

## అక్రమ నిర్మాణాలపై ఎల్ టి ఆర్ కేసులు నమోదు చేయాలి

**– తుడుందెబ్బ జిల్లా ఉపాధ్యక్షుడు ఎట్టి రాజబాబు**



వాజేడు, జనవరి 29, ప్రజాజ్యోతి: ఏజెన్సీ ప్రాంతంలో బహుళ అంతస్తుల నిర్మాణాలపై ఎల్ టి ఆర్ కేసులు నమోదు చేయాలని తుడుందెబ్బ ములుగు జిల్లా ఉపాధ్యక్షుడు ఎట్టి రాజబాబు తహసిల్దార్ శ్రీనివాస్ కు బుధవారం వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో ఐదవ షెడ్యూల్ లోని ప్రాంతం ఆదివాసీల భూభాగం కలిగిన ఈప్రాంతంలో గిరిజనేతరులకు భూ బదలాయింపులు నిషేధం అయినప్పటికీ ఎల్ టిఆర్, 1/70 చట్టాలకు విరుద్ధంగా భూములను కొనుగోలు జరిపి అక్రమంగా ఎటువంటి అనుమతులు లేకుండా గిరిజనేతరులు చెరుకూరు, ధర్మవరం, పేరూరు, వాజేడు గ్రామాలలో నిర్మిస్తున్న షాపింగ్ కాంప్లెక్స్ లు, బహుళ అంతస్తుల నిర్మాణాలపై తక్షణమే ఎల్ టి ఆర్ కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే అక్రమ భవనాలకు గ్రామపంచాయతీ అధికారులు ఇంటి పన్ను రసీదు, విద్యుత్ మీటర్ ఇవ్వకూడదని ఆయన అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో రెవిన్యూ అధికారులు, సంబంధిత అధికారులు ఆదివాసి చట్టాలను పటిష్టంగా అమలుపరిచిన నాడే ఇటువంటి అక్రమ నిర్మాణాలు చేపట్టరని ఆయన అన్నారు. అధికారులు పక్షపాతంగా వ్యవహరించడం వలన ఆదివాసి చట్టాలకు తూట్లు పడుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

## ఉపాధ్యాయుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు పర్వతరెడ్డి**

**టేకుమట్ల జనవరి 29 ప్రజాజ్యోతి న్యూస్ :** ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో పూల రవీందర్ తరపున క్యాంపెయిన్లో భాగంగా బుధవారం ఉన్నత పాఠశాల టేకుమట్లలో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు పర్వతరెడ్డి పాల్గొన్నారు.వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని విద్యాశాఖలో ఉన్న పెండింగ్ సమస్యలన్నీ పరిష్కరించాలని కోరారు.కేజీబీవీ పాఠశాలల్లో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను ఆర్థిక సంబంధంలేని మరియు సమ్మె కాలంలో వారికి ఇచినా హామీలు,మోడల్ స్కూల్ టీచర్లకు జీరో వన్ జీరో(0/0)పద్దు కింద వేతనాలు మంజూరు చేయాలని పెండింగ్ డిఏలు విడుదల చేసి వచ్చే మర్చి నెలలోగా పి.ఆర్.సి అలాగే 317 జీవో ద్వారా బదిలీ పొందిన ఉపాధ్యాలందరిని వారి సొంత జిల్లాలకు బదిలీ చేయాలని వారు కోరారు. అలాగే పాత పెన్షన్ స్కీమును పునరుద్ధరించాలని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఓటు హక్కును కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టి. యం.ఎస్.టి.ఏ.రాష్ట్ర అధ్యక్షులు విఠల్,ఎస్. టి.యు.టి.ఎస్ జిల్లా అధ్యక్షులు కె ప్రవీణ్,రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్,మండల బాధ్యులు నేరుపటి అంకుష్,గణేష్,జలీల్, విద్యారాణి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

**రాష్ట్ర దళిత బంధు సాధన సమితి రాష్ట్ర కన్వీనర్ చిట్టి మల్ల సమ్మయ్య**

**మంగపేట,జనవరి 29(ప్రజా జ్యోతి ):**రెండో విడత దళిత బంధు పథకం ద్వారా ఎంపికై గ్రౌండింగ్ అయి అలాగే ఎకౌంట్లో ఉన్నటువంటి డబ్బులను వివిధ జిల్లా కలెక్టర్ల ఎకౌంట్లో లలో ఉన్న డబ్బులను వెంటనే లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసే విధంగా అధికారులకు ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని దళిత బంధు సాధన సమితి పక్షాన స్వాగతిస్తున్నట్లు రాష్ట్రకన్వీనర్ చిట్టిమల్ల సమ్మయ్య తెలిపారు.గత 13 నెలలుగా ప్రభుత్వానికి తమ ఆకాంక్ష తెలిపే విధంగా శాంతియుత మార్గంలో అనేక కార్యక్రమాలు చేపట్టడం ద్వారానే రాష్ట్ర ప్రభుత్వం దానిని గుర్తించి ప్రక్రియను ప్రారంభించిందని తెలిపారు. దయచేసి రెండో విడత ద్వారా ఎంపికైన రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రతి లబ్ధిదారుడికి జిల్లాల కలెక్టర్ల అకౌంట్ లో ఉన్న డబ్బులను తక్షణమే షరతులు లేకుండా వారి అకౌంట్లో జమ చేయాలని చిట్టిమళ్ళ సమ్మయ్య కోరారు.త్వరలోనే రాష్ట్ర బృందం ముఖ్యమంత్రికి ఉప ముఖ్యమంత్రికి మంత్రి మండలికి కలిసి కృతజ్ఞతలు తెలియజేస్తామని ఈ ఉద్యమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి వివిధ రాజకీయ పార్టీలకు వివిధ ప్రజా సంఘాలకు మేధావులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చిట్టిమళ్ల సమ్మయ్య తెలిపారు.

# కృష్ణమాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం

**– పద్మశ్రీ అవార్డు గ్రహీతకు అభినందనలు**

వెంకటాపురం,జనవరి 29 (ప్రజాజ్యోతి) : ములుగు జిల్లా,వెంకటాపురం మండలం ముప్పై ఏళ్ల సుదీర్ఘ పోరాటయోధుడుకి పద్మశ్రీ అవార్డు ప్రకటించిన సందర్భంగా ఎమ్మార్పీఎస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు.బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ అతిథి గృహం ప్రాంతంలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద ఆ సంఘం మండల అధ్యక్షుడు తోకల.శివ మాదిగ ఆధ్వర్యంలో నాయకులు,కార్యకర్తలు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు,పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.ఈ సందర్భంగా మహా జననేతకు వెంకటాపురం మండల కమిటీ పక్షాన ప్రత్యేక అభినందనలు తెలిపారు.అనంతరం సీనియర్ నాయకులు వేల్పుల మల్లేష్ మాట్లాడుతూ..కొన్ని దశాబ్దాల క్రితం మాదిగ అని చెప్పుకోలేని అంటరాని జాతికి ఆత్మగౌరవం నేర్పి నేడు నేను మాదిగను అని గర్వంగా చెప్పుకునే స్థాయికి తీసుకువచ్చిన మాదిగల జాతిపిత మందకృష్ణ మాదిగ అన్నారు.పట్టు వదలని విక్రమార్కుడిలా ఎన్నో సామాజిక ఉద్యమాలు చేసి ఆరోగ్యశ్రీ,వికలాంగుల పింఛన్ లాంటి ఎన్నో పథకాలకు స్ఫూర్తి



దాతగా నిలిచారని అన్నారు.అణగారిన వర్గాల ప్రజల కోసం ఆయన చేసిన సేవలను,పోరాటాలను గుర్తించి పద్మశ్రీ ప్రకటించినందుకు కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పి మండల అధ్యక్షులు యాసం మహేష్ మాదిగ,ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి వేల్పుల మనోజ్ మాదిగ,ఉపాధ్యక్షులు కోగిల ఆనంద్ మాదిగ,ప్రధాన కార్యదర్శి గుద్దేటి చంటి మాదిగ,సీనియర్ నాయకులు కోగిల మల్లికార్జున్ మాదిగ,వేల్పుల బాబురావు మాదిగ,గ్రామ అధ్యక్షులు చెన్నం శివ మాదిగ,గుగ్గిళ్ళ కళ్యాణ్ మాదిగ,అడ్డూరి నరసింహారావు మాదిగ,వాజేడు ఎంఆర్పీఎస్ మండల అధ్యక్షులు లేగల రవి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# వర్దన్నపేటలో మండల స్థాయి పద్మశాలీ ఆత్మీయ సమావేశం

**వర్ధన్నపేట జనవరి 29 (ప్రజా జ్యోతి ):**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చే పథకాలు పద్మశాలీలకు దక్కాలని, అందుకు తనవంతు కృషి చేస్తానని అఖిల భారత పద్మశాలి సంఘం జాతీయ పూర్వ అధ్యక్షులు ఈగ మల్లేశం అన్నారు. బుధవారం వర్దన్నపేట మండల కేంద్రంలోని భారతీయ నాటక కళా సమితి ప్రాంగణంలో పద్మశాలీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పెద్దూరి సంజీవ రావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన వర్దన్నపేట మండల స్థాయి పద్మశాలీ ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిధిగా అఖిల భారత పద్మశాలి సంఘం జాతీయ పూర్వ అధ్యక్షులు ఈగ మల్లేశం హాజరయ్యారు. ఈ సందర్బంగా నూతనంగా పద్మశాలీ సంఘం మండల కమిటీ, పట్టణ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

**అనంతరం ఈగ మల్లేశం మాట్లాడుతూ. ....** పద్మశాలీలు సంఘటితం అయి అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. రాష్ట్రంలో 11.30 % వున్న పద్మశాలీలకు జనాభా దా.మా.షా. ప్రకారం రాజ్యాంగ బద్దమైన పదవులను కేటాయించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. పద్మశాలీల వెనకబాటు తనానికి కారణం ధైర్యం లేకపోవడమేనని ప్రతి ఒక్కరు ధైర్యంగా అన్ని రంగాలలో రాణించే విధంగా చైతన్యవంతులు కావాలని పిలుపునిచ్చారు. నేడు రాష్ట్రంలో కులాల పైనే రాజకీయాలు నడుస్తున్నాయని, అహంభావాన్ని తగ్గించుకొని జాతి ఐక్యతకు కృషి చేయాలన్నారు. ఒకరికొకరు చేదోడువాదోడుగా ఉండి పరస్పర సహకారం అందించుకోవాలని ఆత్మభిమానాన్ని చంపుకోవడం కాదు ఆత్మ గౌరవం కోసం కలిసుందామని కోరారు. అందరి సహాయసహకారాలతో వర్దన్నపేట మండలంలో పద్మశాలీ ఫంక్షన్ హాల్ నిర్మాణం చేపట్టేందుకు తక్షణ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. పద్మశాలీల రాజకీయ, ఆర్థిక సామాజిక అభివృద్ధికి నిరంతర సహకారం అందిస్తానని తెలిపారు. ఇటీవలే తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సవరణ బోర్డు సభ్యులుగా నియమితులైన బాసాని చంద్ర ప్రకాష్ ని నియమించినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని ఈ వేదిక ద్వారా కృతజ్ఞతలు తెలియజేశారు. బాసాని చంద్ర ప్రకాశ్ ని, వర్ధన్నపేట పట్టణ పద్మశాలీ సంఘం అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన పెద్దూరి రాజ్ కుమార్ ని మరియు వర్ధన్నపేట మండల అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన పాశికంటి రాంచందర్ ను ఈగ మల్లేశం




అతిథులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఫిబ్రవరి 2 వ తేదిన ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో జరిగనున్న బి.సి. యుద్ధభేరి బహిరంగ సభకు ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి పద్మశాలి కులం తరుపున భారీ జనసమీకరణకు ఏర్పాట్లు చేస్తున్నట్లు అఖిల భారత పద్మశాలి సంఘం జాతీయ పూర్వ అధ్యక్షులు ఈగ మల్లేశం భారతదేశం, తెలంగాణలో కుల ఆధారిత సమాజం ఉందని, సామాజిక సమీకరణతోనే బీసీలకు రాజ్యాధికారం దక్కుతుందని అఖిల భారత పద్మశాలి సంఘం జాతీయ పూర్వ అధ్యక్షులు ఈగ మల్లేశం అన్నారు. ఫిబ్రవరి 2 న హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో బీసీ పొలిటికల్ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించే బీసీ రాజకీయ యుద్ధభేరి భారీ బహిరంగ సభకు బీసీలు తరలిరావాలని కోరారు. స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు సాధించాలని తెలిపారు. ఈ డబ్ల్యూ సి రిజర్వేషన్ అమలు వల్ల బి.సి.లు నష్ట పోవడం జరుగుతుందని, వెంటనే ఈ డబ్ల్యూ సి రిజర్వేషన్ లను రద్దు చేసి బి.సి.లను న్యాయం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మన ఆత్మ గౌరవాన్ని నిలుపుకుంటూ వచ్చే స్థానిక ఎన్నికల్లో బీసీలు పోటీ చేసి సింహభాగం గెలిచి బీసీల సత్తా చాటాలని పిలుపునిచ్చారు. బీసీల రాజ్యాధికార యుద్ధభేరి సభ లక్ష మందితో నిర్వహించడం జరుగుతుందని వర్దన్నపేట నియోజకవర్గం నుండి బీసీలు భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశానికి విచ్చేసిన అథిథులకు వర్ధన్నపేట మండల పద్మశాలి కమిటీ శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సవరణ బోర్డు డైరెక్టర్ బాసాని చంద్ర ప్రకాష్ , తెలంగాణ రాష్ట్ర పద్మశాలీ సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు లయన్ దుస్సా శివ శంకర్ , వరంగల్ జిల్లా పద్మశాలీ సంఘం అధ్యక్షులు బాల్నే శరత్ బాబు, హన్మకొండ జిల్లా అధ్యక్షులు చంద మల్లయ్య, రాష్ట్ర అధికార ప్రతినిధి కందగట్ల నరహరి, రాష్ట్ర కార్యదర్శులు మార్త సారంగపాణి, వలువదాసు శ్యాం సుందర్, బిట్ల రవి, గాడిపెల్లి రాజేశ్వర్ రావు, కందగట్ల సంజీవ, సిందం లక్ష్మీనారాయణ మరియు పద్మశాలి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...

# పేకాట శిబిరంపై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి

**– 6గురు పేకాట రాయుళ్ళ అరెస్టు – రూ.30,050 ల నగదు, 4 మొబైల్ ఫోన్లు స్వాధీనం**

**వరంగల్ సిటీ, జనవరి 29 (ప్రజాజ్యోతి):** నగరంలోని మట్టేవాడ పోలీస్ స్టేషన్ పరిధిలోని రంగంపేటలో పేకాట ఆడుతున్నారన్న సమాచారం అందుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు బుధవారం పేకాట శిబిరంపై దాడి చేసి నిందితులను పట్టుకున్నారు. పేకాట ఆడుతున్న 6 మందిని అరెస్టు చేసి, వారి వద్ద నుండి రూ.30,050 ల నగదు, 04 మొబైల్ ఫోన్లు, మరియు ప్లే కార్డులను స్వాధీనం చేసుకున్నారు. దాడి పూర్తయిన తర్వాత స్వాధీనం చేసుకున్న ఆస్తిని, పట్టుబడిన ప్రతివాదులతో పాటు తదుపరి చర్య కోసం మట్టేవాడ పోలీసులకు అప్పగించినట్లు టాస్క్ ఫోర్స్ సిఐ జి బాబులాల్ తెలిపారు. ఇట్టి దాడిలో సీఐ బాబులాల్ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.



# ఎంజీఎం సెంటర్లో విద్యార్థుల మానవహారం

**– ట్రాఫిక్ పై అవగాహన కల్పించిన సిఐ కె రామకృష్ణ**

**వరంగల్ సిటీ, జనవరి 29 (ప్రజాజ్యోతి):**




వరంగల్ నెహ్రూ యువజన కేంద్రం మరియు తాళ్ల పద్మావతి ఫార్మసీ కళాశాల విద్యార్థులు బుధవారం నగరంలోని మున్సిపల్ ఆఫీస్ నుండి ర్యాలీగా వెళ్లి ఎంజిఎం సెంటర్ మీదుగా గోపాల స్వామి టెంపుల్ వరకు వెళ్లి మరల ఎంజిఎం సెంటర్ కు వచ్చి మానవహారం నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ ట్రాఫిక్ సీఐ రామకృష్ణ విచ్చేసి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐ రామకృష్ణ ట్రాఫిక్ పై నియంత్రణపై 250 మంది విద్యార్థులకు అవగాహన కల్పించారు. దానిలో భాగంగా అందరూ ట్రాఫిక్ నియమాలు పాటించాలని, హెల్మెట్ ధరించాలని, వెహికల్ డాక్యుమెంట్స్ అన్ని కలిగి ఉండాలని, రాంగ్ రూట్లో వెళ్లొద్దని, సెల్ఫోన్ డ్రైవింగ్ చేయెుద్దని, త్రిబుల్ రైడింగ్ వెళ్లొద్దని, మైనర్ కు బండి ఇవ్వద్దని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో తాళ్ల పద్మావతి ఫార్మసీ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, నెహ్రూ యువజన కేంద్రం వరంగల్ జూనియర్ అసిస్టెంట్ దేవిలాల్ మరియు వరంగల్ ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులు భూసార పరీక్షలను వినియోగించుకోవాలి

**– సాగుకు సహాయంగా మట్టి పరీక్షలు**

**వాజేడు, జనవరి 29, ప్రజాజ్యోతి:** వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతుల సాగు భూముల్లో మట్టి నమూనాలు సేకరించి భూసార పరీక్షలు నిర్వహించి అన్నదాతలకు సహాయంగా ఉండాలన్న లక్ష్యంతో రైతులు యాసంగి పంటలో ఏ పంట వేయాలో తెలుసుకోవడం కొరకు వాజేడు మండలానికి 333 మట్టి శాంపిల్స్ సేకరించి భూసార పరీక్ష కేంద్రాలలో మట్టి పరీక్షలు చేయడానికి ప్రభుత్వం రైతులకు అవకాశం కల్పించింది. అందులో భాగంగా జంగాలపల్లి, ప్రగల్లపల్లి గ్రామాలలో బుధవారం 20 మట్టి శాంపిల్స్ ను మండల వ్యవసాయ శాఖ ఏఈఓలు జాఫర్, హరీష్ లు సేకరించారు. అనంతరం మండల వ్యవసాయ శాఖ ఇన్చార్జ్ ఏఓ ముంజ మహేష్ మాట్లాడుతూ రైతులు భూమి మట్టి పరీక్ష కోసం సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని, లేదా రైతులు 500 గ్రాముల మట్టి శాంపిల్స్ ను ఏఇఓ లకు రైతుల వివరాలతో అందజేయాలని, ఎర్ర నేలలు, నల్ల నేలలు, సౌడు భూములు, ఏ భూములయితే ఆ భూములకు సంబంధించిన మట్టి శాంపిల్స్ ను వేరువేరుగా సేకరించాలని, మనిషి ఆరోగ్యాన్ని తెలుసుకోవడంలో రక్త పరీక్ష ఎలా ఉపయోగపడుతుందో... నేల పోషక విలువలు గురించి తెలుసుకోవడానికి మట్టి నమూనా పరీక్ష అలా ఉపయోగపడుతుందని, నేల స్వభావం, దానికి తగ్గ పోషకాలను, సేంద్రియ ఎరువులను, రసాయన ఎరువులను అవసరం మేరకు వాడుకునే సౌలభ్యం రైతులకు తెలిసినప్పుడు సాగు ఖర్చును గణనీయంగా తగ్గించవచ్చని అన్నారు.



# జిల్లాలో గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలి

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్హాూమాట్లాడుతూహాూయువత చెడు వ్యసనాలకు గురి కాకుండా చూడాలని అన్నారు. విద్యాసంస్థల సమీపంలో 100 మీటర్ల మేరకు ఎలాంటి కిరాణాషాపులు ఉండకూడదు అనే నిబంధనను పాటించాలని పోలీస్ అధికారులకు సూచించారు. గంజాయి ఇతర మత్తు పదార్థాల విక్రయించే అనుమానస్పద ప్రాంతాలలో నిఘా వేసి తరచూ పెట్రోలింగ్హాూచేయాలని డీసీపీ రవీందర్ కు తగు సూచనలు చేశారు. జిల్లాలో ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కాలేజీలలో ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లుగా విద్యార్థిని, విద్యార్థినులను ఏర్పాటు చేసి వారిని తరచు కాలేజీ విద్యార్థుల ప్రవర్తనను పసిగడుతూ ఏదైనా అనుమానం వచ్చినట్లయితేహాూహాూ వారిని గుర్తించి కౌన్సిలింగ్ ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా



ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారి మాధవ రావును ఆదేశించారు. ఉన్నత విద్యా ప్రిన్సిపాల్ లను ఆకస్మికంగా తనిఖీలు చేయాల్సిందిగా ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మినీ మేడారం జాతరలో విద్యుత్ శాఖ పనులను త్వరగా ముగించాలి





**– టిజి ఎన్ పిడిసిఎల్ సిఎండి వరుణ్ రెడ్డి**

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):** ములుగు జిల్లా తాడ్వాయి మండలం మినీ మేడారం జాతరలో విద్యుత్ శాఖకు సంబంధించిన పనులను త్వరగా ముగించాలని, మేడారం జాతరకు ఎలాంటి అంతరాయం రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులకు, సిబ్బందిని ఆదేశించడం జరిగింది.ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క సారలమ్మ తల్లులను టిజి ఎన్ పిడిసిఎల్ సిఎండి వరుణ్ రెడ్డి బుధవారం దర్శించుకోవడం జరిగింది.ఈ సందర్భంగా సిఎండి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ..మినీ జాతరకు విద్యుత్ సిబ్బంది సన్నద్ధంగా ఉన్నారని, జాతరకు ఎటువంటి అంతరాయం రాకుండా జాగ్రత్తలు తీసుకుంటారని తెలిపారు.అలాగే ములుగు నుండి నూతనంగా నిర్మిస్తున్న 33 కేవి లైన్ మల్లంపల్లి వరకు సిఎండి పరిశీలించడం జరిగింది.ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ బీకాంసింగ్,ఎస్ఈ భూపాలపల్లి మల్చూర్ నాయక్,డిఈ ములుగు నాగేశ్వరావు,డిఈ ఎంఆర్ టి సదానందం,విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టం రైతులకు ఎంతో ఉపయోగపడుతుంది

**రైతుల హక్కులను పరిరక్షించడానికి భూ చట్టంలో మార్పులు**

**ఈ చట్టం ద్వారా భూ రికార్డులు నిర్వహణ సులభతరం**

**రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి**

**ప్రొఫెసర్ ఎమ్మెల్సీ కోదండరాం చట్టం రూపకర్త భూమి సునీల్**

పాలకుర్తి జనవరి 28( ప్రజా జ్యోతి) భూ భారతి చట్టం రైతులకు ఎంతో ఉపయో గపడుతుందని, రైతుల హక్కులను పరిరక్షించడానికి భూ చట్టంలో మార్పులు తేవడం జరిగిందని, ఈ చట్టం ద్వారా భూ రికార్డులు నిర్వహణ సులభతరంగా ఉంటుందని రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి, భూభారతి చట్టం రూపకల్పన భూమి సునీల్ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి తెలిపారు. నియోజకవర్గ కేంద్రంలో లిప్స్ సంస్థ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన భూభారతి చట్టం అవగాహన సదస్సును బుధవారం నిర్వహించడం జరిగినది. ఈ సదస్సులో రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి, రూపకర్త భూమి సునీల్, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ. రైతుల హక్కులు,భూ చట్టాలపై అవగాహన పెంపొందించు కోవాలని,రైతులకు ఈ చట్టం ద్వారా భూ రికార్డుల నిర్వహణ సులభతరం అవుతుందని, భూ హక్కుల పరిరక్షణకు ఇది ఎంతగానో సహాయపడుతుందని తెలిపారు. రైతులు తమ



భూములపై పూర్తి హక్కులను పొందేందుకు ఈ చట్టం ఉపయోగపడుతుందని తెలిపారు.రైతుల హక్కులు భూ చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరాన్ని ఉందని, రైతులు తమ భూములపై పూర్తి హక్కులను తెలుసుకోవడం ద్వారా భూ సమస్యలను పరిష్కారం అవుతాయని తెలిపారు. భూ భారతి చట్టం రైతులకు న్యాయ పరంగా ఎంతగానో సహాయ పడుతుందని తెలిపారు.రైతుల హక్కులను పరిరక్షించడానికి భూ చట్టాలలో మార్పులు వచ్చాయని తెలిపారు. రైతులు తమ భూములపై పూర్తి హక్కులను పొందేందుకు ఈ చట్టం ఎంతగానో ఉప యోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ కుమార్ సింగ్, ఆర్డీవో లు, ఎమార్వోలు, సంబంధిత అధికారులు, ప్రజాప్రతి నిధులు, పార్టీ శ్రేణులు, సీనియర్ నాయకులు, రైతులు, నాయకులు,మహిళ రైతులు, తదితరులు, పాల్గొన్నారు.

## అంతరాయం లేని సరఫరా లక్ష్యం

**– టిజిఎన్ పిడిసి ఎల్ భూపాలపల్లి నోడల్ ఆఫీసర్ బికాంసింగ్**

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):** రానున్న వేసవిలో అంతరాయంలేని విద్యుత్ సరఫరా అందించడానికి విద్యుత్ సిబ్బంది కృషి చేయాలని టిజిఎన్ పిడిసి ఎల్ భూపాలపల్లి నోడల్ ఆఫీసర్ బికాంసింగ్ అన్నారు.విద్యుత్ శాఖ ములుగు డివిజన్ ఆఫీసులో బుధవారం భూపాలపల్లి,ములుగు జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. కార్యాచరణ ప్రణాళికమేరకు సకాలంలో పనులు పూర్తి చేయించాలని అన్నారు. భూపాలపల్లి సర్కిల్ పరిధిలో విద్యుత్ డిమాండ్ కు అనుగుణంగా తీసుకోవలసిన చర్యలపై చర్చించారు.ఆస్పత్రులు ఇతర అత్యవసర సర్వీసులకు ప్రత్యామ్నాయ సరఫరాకు ఇంటర్ లింకింగ్ వ్యవస్థను పూర్తిగా ప్రతిష్ఠ పరచాలని ఆదేశించారు. విద్యుత్ అంతరాయాలను పరిష్కరించడానికి ఎమర్జెన్సీ టీం వాహనాలను ఉపయోగించాలని, వ్యవసాయ సర్వీసుల మంజూరు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు.ఈ సమావేశంలో ములుగు,భూపాలపల్లి అధికారులు ఎస్ఈ భూపాలపల్లి మల్వార్ నాయక్,డిఈ ములుగు నాగేశ్వరరావు,డిఈఎంఆర్ టి సదానందం,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత పశు వైద్య శిబిరంలో పాల్గొన్న ఏఎంసీ చైర్మన్ నరకుడు వకటయ్య



**వర్ధన్నపేట జనవరి 29 (ప్రజా జ్యోతి ):** బుధవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ, వర్ధన్నపేట ఆధ్వర్యంలో మహబూబ్నగర్ గ్రామం, రాయపర్తి మండలం నందు ఉచిత పశు వైద్య శిబిరం ఏర్పాటు చేయనైనది. ఈ కార్యక్రమం ను వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, సరికొండ కృష్ణా రెడ్డి, వైస్ చైర్మన్ ప్రారంభించారు.ఈ కార్యక్రమం ను ఉద్దేశించి నరుకుడు వెంకటయ్య, చైర్మన్ మాట్లాడుతూ... వర్ధన్నపేట మార్కెట్ పరిధిలో మూడు మండలాలు కలవలని ఈ మూడు మండలాల్లో ఏదైనా ఒక గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరాలు ఏర్పాటు చేసుకొనుటకు గాను బడ్జెట్ కెటాయించనైనదని, ఇప్పటికే ఐనవోలు, రాయపర్తి మండలంలో పశు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయనైనదని మిగిలిన వర్ధన్నపేట మండలంలో త్వరలోనే పశు వైద్య శిబిరం ఏర్పాటు చేస్తామని రైతులు ఇట్టి దానిని సద్వినియోగం చేసుకోగలరని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో పుల్లూరు దామోదర్, సభ్యులు , యండి ఖాజా మియా, ఎద్దు శ్రీను, నాను నాయక్, డాక్టర్ వి. శృతి, రాయపర్తి డాక్టర్ యం.రాజేందర్, వర్ధన్నపేట ,డాక్టర్ జి.సుధారాణి , పేరికవేడు , గోపాలమిత్ర సిబ్బంది, మార్కెట్ సిబ్బంది మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## మానవత్వాన్ని చాటుకున్నా డఫోడిల్స్ పాఠశాల అధినేత

**రోడ్డు ప్రమాదంలో గాయాలైన**

**విద్యార్థుల తండ్రి కుటుంబానికి**

**రూ.25 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేత**

**హర్షం వ్యక్తం చేస్తున్నా పాఠశాల విద్యార్థుల**

**తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు**

**నర్సంపేట/ప్రజాజ్యోతి :** నర్సంపేట కేంద్రంలోని డఫోడిల్స్ పాఠశాలలో చదువుతున్న అయాన్, అర్మన్ విద్యార్థుల తండ్రి జావిద్ కుటుంబానికి ఆ పాఠశాల కరస్పాండెంట్ చింతల నరేందర్ రూ.25 వేలు ఆర్థిక సహాయాన్ని అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఓ ప్రయివేట్ కళాశాలలో పని చేస్తున్న జావిద్ రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు అయ్యి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నాడు విషయం తెలుసుకున్న డఫోడిల్స్ పాఠశాల కరస్పాండెంట్ చింతల నరేందర్ మనస్సు చలించిపోయి ఆ కుటుంబానికి ఆర్థికంగా ఇరవై ఐదు వేల రూపాయలు అందించి బాసటగా నిలిచారు. ప్రైవేటు పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల వద్ద పీడించి ఫీజులను వసూలు చేస్తుంటారు కానీ డఫోడిల్స్ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల తండ్రి ఆపదలో ఉన్నాడని తెలిసి తనకు ఆర్థిక సాయం చేయడంతో ఆ పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమం లో పాఠశాల సెక్రటరీ సాయి కీర్తన రోహిత్ , ప్రధానోపాధ్యాయులు అజీముద్దీన్, ఉప ప్రధానోపాధ్యాయులు సి. హెచ్ రీటా,శశికల,హెచ్. ఆర్. డి విజయలక్ష్మి ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

